ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి

వీసీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులను రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. వీరితో శనివారం సచివాలయం నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్‌తో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, తాగునీటి సరఫరా తదితర అంశాలపై సమీక్షించారు. యాసంగి సీజన్‌లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోళ్లను లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. ఐడీవోసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మాట్లాడుతూ.. జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లకు అన్ని చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

బీఆర్ఎస్ సభ విజయవంతానికి ప్రచారం

మణుగూరు టౌన్ : బొట్టుపెట్టి ఆహ్వానిస్తున్న మహిళా నాయకులు

టేకులపల్లి, ఏప్రిల్ 19ః బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్ కలిసి శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

దమ్మపేట, ఏప్రిల్ 19: మండలంలోని నాచారం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. చుంచుపల్లి, ఏప్రిల్ 19: బీఆర్ఎస్ సభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని బదావత్ తండాలో నాయకుడు వనమా రాఘవేందర్‌రావు శనివారం ప్రచారం నిర్వహించారు.

మణుగూరు టౌన్, ఏప్రిల్ 19: ఈ నెల 27వ తేదీన జరిగే వరంగల్ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని వినూత్న రీతిలో బీఆర్ఎస్ మహిళా నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. ఛలో వరంగల్ సభ గురించి ప్రచారం చేస్తూ ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెట్టి మరీ మహిళా కార్యకర్తలు ఆహ్వానించారు.

మణుగూరు టౌన్, ఏప్రిల్ 19: పోయింది అధికారం మాత్రమే అని, తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నది గులాబీ జెండాయే అని బీఆర్ఎస్ పట్టణ కో కన్వీనర్ నూకారపు రమేష్ అన్నారు. రజతోత్సవ మహాసభకు సంబంధించిన వాల్‌రైటింగ్‌ను స్వయంగా తన చేతులతో రాసి ప్రచారం చేశారు.

ఇందిరమ్మ ఇండ్లకు 1920 మంది అర్హులు 350 మందికే ఇస్తాం..

ఇల్లెందు, ఏప్రిల్ 19: ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారు ఇల్లెందు మున్సిపల్ పరిధిలో 1920 మంది ఉన్నా రు. కానీ, ఇందులో 350 మందికి మాత్రమే ఇండ్లు దక్కుతాయి. స్వయానా మున్సిపల్ కమిషనరే ఈ విషయం ప్రకటించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ సభ్యులతో, మాజీ కౌన్సిలర్లుతో, వివిధ పార్టీల నాయకులతో ఆయన శనివారం స్థానిక అయిత ఫంక్షన్ హాల్‌లో సమావేశమయ్యారు. ఇల్లెందు మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్లకు 1920 మంది అర్హులు ఉన్నారని చెప్పారు. కానీ, తొలి విడతలో 350 మందికి మాత్రమే ఇండ్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే లేకుండా మీటింగ్ ఎలా ఏర్పాటు చేశారని కమిషనర్‌ను కాంగ్రెస్ నాయకులు నిలదీశారు. ఆ తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు మాట్లాడుతూ.. పట్టణం మొత్తానికి 350 ఇండ్లు మాత్రమే ఇవ్వడం సరికాదని అన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో సత్తాచాటిన 'లిటిల్ ఫ్లవర్స్'

జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన విద్యార్థులు

భద్రాచలం, ఏప్రిల్ 19: జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో భద్రాచలం లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఎండి.సనతబుస్సమ్ ఆలిం డియా ఓపెన్ కేటగిరిలో 27851 ర్యాంకు సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. మోతుకూరి శ్రీతేజ 35828, జాహ్నవి 44598 ర్యాంకులు సాధించి అగ్రగామిగా నిలిచారు. విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్‌బాబు మాట్లాడుతూ.. మొదటిదశ ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఫలితాల్లోనూ అగ్రగామిగా నిలిచారన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో విజయకేతనం

దమ్మపేట, ఏప్రిల్ 19: జేఈఈ మెయిన్స్‌లో స్థానిక దమ్మపేట గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. భూక్యా గీతాకుమార్- 93.7 పర్సంటేజ్‌తో ఖమ్మం ఉమ్మడి జిల్లా గురుకులాల్లో టాపర్‌గా నిలిచాడు. భూక్యా మహేష్ 77 శాతం సాధించాడు. మరో 11 మంది జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించారు. వీరిని కాలేజ్ ప్రిన్సిపాల్ భూక్యా సీతారామ్, స్కూల్ ప్రిన్సిపాల్ పున్నం వీరస్వామి అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
BRS T-SHIRTS
★వరంగల్ దగ్గర ఎల్కతుర్తిలో జరిగే BRS సభకు మీ నాయకుడి & మీ ఫోటోతో ఉన్న T-SHIRTS మీరు కోరిన విధంగా ప్రింట్ చేసి ఇస్తాము. 7416385350.
NT-325302-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి

పినపాక, ఏప్రిల్ 19: పాల వ్యాన్ ఢీకొట్టడంతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని ఈబయ్యారం అడ్డరోడ్‌లో శనివారం ఉదయం చోటు చేసుకుంది. ఈబయ్యారం ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సీతారాంపురం గ్రామానికి చెందిన కోడిరెక్కల నర్సింహారావు (60) ఎల్చిరెడ్డిపల్లి వెళుతుండగా అడ్డరోడ్‌లోని మణుగూరు వైపు నుంచి పెట్రోల్ బంక్ వద్ద వేగంగా వస్తున్న పాలవ్యాన్ నర్సింహారావును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నర్సింహారావుకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి నలుగురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు స్వామి ఫిర్యాదు మేరకు వ్యాన్ డ్రైవర్ పాడిశెట్టి నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

న్యూవిజన్ ప్రభంజనం...

న్యూవిజన్ విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల మరోసారి జయకేతనం ఎగురవేస్తూ ఓపెన్ కేటగిరిలో ప్రభంజనం సాధించిందని చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్ తెలిపారు. అజ్మీరారోషిక్ ఓపెన్ కేటగిరిలో 1,765 ర్యాంక్, పేరాల ప్రణవ్ 1,784 ర్యాంక్ సాధించారు. కేటగిరిల్లో అజ్మీరా రోషిక్ మనిదీప్-5, వేణు-74, శ్యామ్-147, పీయుష్‌వర్ధన్‌రాథోడ్-231, చరణ్-472, స్వర్ణమనస్విక్-523, కౌశిక్-623, సాయి క్రిష్ణ-950, చరణ్‌తేజనాయక్-1,099 ర్యాంకులు సాధించారు. 5వేల లోపు 40 ర్యాంకులు సాధించగా, రాష్ట్రంలో ఖమ్మంజిల్లాను అత్యుత్తమ స్థానానికి తీసుకువెళ్లింది న్యూవిజన్ విద్యార్థులేనన్నారు. 99కిపైగా పర్సంటైల్ 21మంది సాధించారు. ఫిజిక్స్‌లో 100/100 పర్సంటైల్‌ను కైవసం చేసుకున్నారన్నారు. విద్యార్థులు డైరెక్టర్ సీహెచ్ గోపిచంద్, అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్, ప్రిన్సిపాల్స్ అభినందించారు.

శ్రీచైతన్య అగ్రగామి...

శ్రీచైతన్య విద్యార్థులతో చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు అగ్రగామిగా నిలిచారని చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు. జశ్వంత్‌రామ్-27, ప్రసాద్-41, శృతి-45, కుషాల్-100, అను-133, సిద్ధార్థ-258, అఖిల్-513, సాయికుమార్-579, రాహుల్-714, ప్రణతి-816, వీరబ్రహ్మం-833, హరీష్-841, జగదీష్-920, గోవర్ధన్-1,083 ర్యాంక్ సాధించారు. ఓపెన్ కేటగిరిలో 99.97 పర్సంటైల్‌తో 666వ ర్యాంక్, 2వేల లోపు 22, 5వేల లోపు 100 ర్యాంక్‌లు, 510 మంది అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించి జిల్లాలో అగ్రగామిగా నిలిచి విజయకేతనం ఎగురవేశారన్నారు. అత్యుత్తమ స్థాయి బోధనా సిబ్బంది, నిరంతరం విద్యార్థులపై శ్రద్ధతో పోటీ పరీక్షల్లో విజయాలు సాధిస్తున్నామన్నారు. విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ సాయిగీతిక, డీజీఎం చేతన్‌మాధుర్, డీన్ వర్మ, కృష్ణ, ఏజీఎంలు చిట్టూరి బ్రహ్మం, ప్రకాస్, గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్స్ అభినందించారు.

జేఈఈ మెయిన్స్‌లో ప్రైవేట్ కళాశాలల సత్తా

అత్యుత్తమ ర్యాంకులతో మెరిసిన విద్యార్థులు

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 19: జాయింట్ ఇంజినీరింగ్ ఎంట్రన్స్(జేఈఈ) మెయిన్స్ పరీక్ష ఫలితాలను శనివారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) విడుదల చేసింది. జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో ఖమ్మం నగరంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంక్‌లు సాధించారు.

హార్వెస్ట్‌దే ప్రథమస్థానం..

హార్వెస్ట్ విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ రవిమారుత్

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో హార్వెస్ట్ విద్యార్థులు జాతీయస్థాయిలో 17వ ర్యాంక్‌తోపాటు జిల్లా ప్రథమ, తృతీయస్థానాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్ తెలిపారు. ఈడబ్ల్యూఎస్‌లో సాయి చరణ్ -17వ ర్యాంక్, సిద్ధార్థ-297, రాఘవేంద్రనవనీత్-2,704, శ్రీనివాస్ గౌతమ్‌రెడ్డి 1,046, నాగయశ్వంత్ 1,458వ ర్యాంక్‌తో మెరిశారు. కళాశాల నుంచి 40 విద్యార్థులు అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారన్నారు. 10వేలలోపు 28మంది ర్యాంకులు సాధించారన్నారు. క్రమశిక్షణాయుత ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణతో ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతీరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

రెజొనెన్స్‌దే ఆధిక్యం...

రెజొనెన్స్ విద్యార్థులతో డైరెక్టర్స్ ఆర్‌వీ నాగేంద్రకుమార్, కే శ్రీధర్‌రావు

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రెజొనెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చి ఆధిక్యాన్ని చాటారని డైరెక్టర్స్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు తెలిపారు. కార్తికేయ-57, సాయికిరణ్-1,060, వంశీ-1,120, క్రిష్ణచైతన్య-1,381, హర్షవర్ధన్-1,386, మణికుమార్-2,037, భార్గవ్‌రామ్-3,012, దివ్యతేజ-5,237 ర్యాంకులతో రాణించారు. 10వేల లోపు 20మంది అత్యుత్తమ ర్యాంకులు సాధించడంతోపాటు 122మంది అడ్వాన్స్‌డ్‌కి అర్హత సాధించారన్నారు. ఇంటర్‌తోపాటు జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో సత్తాచాటేలా శిక్షణ కల్పించడం ద్వారానే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ సతీష్, భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

కృష్ణవేణి విజయకేతనం...

కృష్ణవేణి విద్యార్థులతో డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు

ఐఐటీ-జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని కళాశాల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. సంపత్-62, బాలాజీ-119, త్రిపుర-288, మణిచంద్రసాయి-572, నాగరాజు-1,082, వెంకటసాయికృష్ణ-1,499, దినేష్-1,550, పాల్‌జాషువా-1,882, పూజిత-1,891, మహేశ్వర్-2,393, రాహుల్-2,782, సాహిత్-2,919, స్ఫూర్తి-3,058వ ర్యాంక్‌లు సాధించారు. 5వేల లోపు 30మంది విద్యార్థులు ప్రతిభ చాటారు. అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, డీన్ వంశీకృష్ణ, ఏఓ నిరంజన్ అభినందించారు.

సత్తాచాటిన ఎస్ఆర్...

ఎస్ఆర్ విద్యార్థులతో జోనల్ ఇన్‌చార్జి, డీన్, ప్రిన్సిపాల్స్

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఖమ్మం ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని చైర్మన్ వరదరెడ్డి తెలిపారు. వినోద్-246, వెంకట్‌చరణ్-1,047, ఆకాష్-1,813, పవన్‌కుమార్-1,185, సాయి పవన్-3,248, అఖిల-3,828, శివసాయి 4,721 ర్యాంకులు సాధించారన్నారు. 10వేల లోపు 30మంది విద్యార్థులుండగా, 256 మంది అడ్వాన్స్‌డ్‌కి అర్హత సాధించారని చైర్మన్ అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి, సంతోష్‌రెడ్డి, సీఈవో సురేందర్‌రెడ్డి, జోనల్ ఇన్‌చార్జి విజయభాస్కర్‌రెడ్డి, డీన్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్స్ అశోక్, శ్రీనివాస్, సుధాకర్, బ్రహ్మంబ్రహ్మం, అధ్యాపకులు తదితరులు అభినందించారు.

కొండరెడ్ల అధికారిగా నరేష్

భద్రాచలం, ఏప్రిల్ 19: ఐటీడీఏ కార్యాలయంలో కొండరెడ్ల విభాగం అధికారిగా చందా నరేష్ శనివారం బాధ్యతలు చేపట్టారు. దమ్మపేట తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఆయనను భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో కొండరెడ్ల విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులో కొండరెడ్ల గిరిజనుల సంక్షేమ అధికారిగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు నావంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

వైద్య శిబిరం

మణుగూరు టౌన్, ఏప్రిల్ 19: మణుగూరు బార్ అసోసియేషన్ సభ్యులు, మహిళా న్యాయవాదులు కలిసి రేగులగండి గ్రామంలో మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. మండల్ లీగల్ సర్వీసెస్ చైర్మన్, జడ్జి కంబపు సూరిరెడ్డి పాల్గొని మాట్లాడారు.. గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు.

తాగునీటి ఎద్దడి నివారించాలి

జూలూరుపాడు, ఏప్రిల్ 19: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారించేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జడ్పీ సీఈవో నాగలక్ష్మి ఆదేశించారు. స్థానిక వెంగన్నపాలెం ఫారెస్ట్ నర్సరీని శనివారం పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. అధికారులతో మాట్లాడారు. ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి, ఏపీవో రవి, సూపరిండెంట్ తాళ్లూరి రవి, ఎంపీవో తులసీరామ్ పాల్గొన్నారు.

ఆదర్శ ఉపాధ్యాయురాలికి సన్మానం

పర్ణశాల, ఏప్రిల్ 19: ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామాలకు కాలినడకన పాఠశాలకు వెళ్లి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఆదర్శ ఉపాధ్యాయురాలు మోత్కూరి సావిత్రి అని ఎంఈవో సున్నం సమ్మయ్య అన్నారు. అంజిపాక ప్రాథమిక పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ఆమెను సన్మానించారు.

పువ్వాడను కలిసిన రావులపల్లి

భద్రాచలం, ఏప్రిల్ 19: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ను భద్రాచలం బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని ఆయన నివాసంలో పువ్వాడకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

వైన్ షాపులో చోరీ

టేకులపల్లి, ఏప్రిల్ 19: స్థానిక పల్లవి వైన్ షాపులో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. పోలీసులు, షాపు నిర్వాహకుడు ధరావత్ బాలాజీ తెలిపిన వివరాలు.. వైన్ షాప్ నిర్వాహకులు రోజులాగే శుక్రవారం రాత్రి షాపునకు తాళాలు వేసి వెళ్లారు. శనివారం ఉదయం వచ్చేసరికి షాపులోని నగదు, మద్యం బాటిళ్లు, సీసీ కెమెరాల వీడియో రికార్డ్ డీవీఆర్‌లు కనిపించలేదు. షాపు కిటికీ ఇనుప చువ్వలు తలగించి ఉన్నాయి. షాపు నిర్వాహకుడు ధరావత్ బాలాజీ ఫిర్యాదుతో కేసు నమోదైంది. ఎస్సై రాజేందర్ దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే పర్యటన

అశ్వారావుపేట/అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 19: అశ్వారావుపేట పట్టణం-మండలంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శనివారం పర్యటించారు. వివిధ గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించారు. అక్కడి వసతులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన వెంట మండల ప్రత్యేకాధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సీడీపీవో ముత్తమ్మ, ఎంఈవో ప్రసాదరావు, ఇరిగేషన్ డీఈఈ ఎల్.కృష్ణ ఉన్నారు.

ఆన్‌లైన్ గేమ్‌లో రూ.35,500 మాయం

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 19: ఆన్‌లైన్‌లో గేమ్ ఆడిన ఓ యువకుడి ఖాతా నుంచి రూ.35,500 మాయమైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని పునుకులకు చెందిన యువకుడు షేక్ మహబూబ్ ఇటీవల తన బ్యాంక్ బ్యాలెన్స్‌ను ఫోన్‌లో తనిఖీ చేశాడు. తన ఖాతా నుంచి గత ఏడాది అక్టోబర్ 30న రూ.35,500 కట్ అయినట్లు గుర్తించాడు. ఆ రోజున ఆన్‌లైన్‌లో వచ్చిన లింక్ ద్వారా గేమ్ ఆడిన తర్వాతనే డబ్బు మాయమైనట్లుగా గ్రహించాడు. అతడు పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశాడు.

'సన్న బియ్యం పథకం సాహసమే'

పాల్వంచ, ఏప్రిల్ 19: సన్న బియ్యం పథకం అమలు.. ప్రభుత్వానికి సాహసమేనని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని బాపూజీనగర్‌లో శనివారం సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో అధికారులు, నాయకులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆయన మాట్లాడుతూ.. రేషన్ షాపుల నిక్వహణను అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. తహసీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు గాయాలు

అశ్వాపురం, ఏప్రిల్ 19: ఉపాధి హామీ పనికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా మొండికుంట వద్ద అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు కూలీలు గాయపడ్డారు. స్థానికులు వారిని వెంటనే మొండికుంటలోని ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో మల్లెలమడుగు గ్రామానికి చెందిన వెలమ వసంత, కమటం వెంకన్న ఉన్నారు.

భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

మణుగూరు టౌన్, ఏప్రిల్ 19: మణుగూరు మండలంలోని రైతులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025 గురించి మణుగూరులోని కిన్నెర కల్యాణ మంటపంలో సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ రాఘవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గోదావరిలో పడి బాలుడు మృతి

భద్రాచలం, ఏప్రిల్ 19: గోదావరిలో మునిగి బాలుడు మృతిచెందిన ఘటన శనివారం భద్రాచలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. పట్టణంలోని ముదిరాజ్ బజార్‌కు చెందిన బాలుడు హర్షవర్ధన్(14) ఒంటిపూట బడులు కావడంతో ఇంటి పక్కన వాళ్లతో గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లాడు. స్నానం చేస్తున్న క్రమంలో లోతు ఎక్కువగా ఉండడంతో గోదావరిలో మునిగి గల్లంతయ్యాడు. గజ ఈతగాళ్లు హర్షవర్ధన్ కోసం గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికితీశారు. చిన్నతనంలోనే బాలుడి తండ్రి మృతిచెందాడు. కొడుకు మృతిచెందడంతో తల్లి రోధన వర్ణనాతీతం. మృతుని తల్లి దుర్గ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలకు ఆర్‌వో ప్లాంట్

దమ్మపేట రూరల్, ఏప్రిల్ 19: మండలంలోని పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్(ఆర్‌వో) ప్లాంట్‌ను ఇదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ ఐలు కోటగిరి సీతారామ స్వామి, కోటగిరి కిశోర్ ఏర్పాటు చేశారు. దీనిని వారు శనివారం ప్రారంభించారు. తమ తల్లిదండ్రులు కోటగిరి బుచ్చివెంకట్రావు, రమాదేవి జ్ఞాపికగా రూ.1.5 లక్షల వ్యయంతో ఈ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎంఈవో కీసరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోకు సన్మానం

ఇల్లెందు, ఏప్రిల్ 19: ఇల్లెందు ఎంఈవో వెంకటరామ నరసింహస్వామి ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనను బీఆర్ఎస్ నాయకులు దిండిగాల రాజేందర్, రంగనాథ్ తదితరులు శనివారం ఇల్లెందులో సన్మానించారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

పాల్వంచ, ఏప్రిల్ 19: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 3,4,5 తరగతులు చదువుతున్న విద్యార్థులు వేసవి సెలవుల్లో ఇళ్ల వద్ద విద్యాభ్యాసం కొనసాగించేందుకు నోట్ పుస్తకాలను సారపాకలోని ఐటీసీ సమకూర్చింది. మండలంలోని ప్రధానోపాధ్యాయులకు శనివారం ఎంఈవో శ్రీరాంమూర్తి పంపిణీ చేశారు.

కరకగూడెం, ఏప్రిల్ 19: కలెక్టర్ ఆదేశాలతో వేసవి సెలవుల్లో 3,4,5 తరగతుల విద్యార్థుల హోంవర్క్ కోసం శనివారం మండలంలోని ఏంఈవో కార్యాలయంలో ఎంఈవో మంజూల మండంలోని 25 ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నోట్‌బుక్స్ అందజేశారు.

జేకే ఓసీ నిర్వాసితుల ధర్నా

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 19: జేకే ఓసీ విస్తరణతో నష్టపోయిన తమకు న్యాయం చేయాలన్న డిమాండుతో నిర్వాసితులు శనివారం సింగరేణి ఏరియా జీఎం కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. పార్టీ నాయకుడు అబ్దుల్ నభి మాట్లాడుతూ.. జేకే ఓసీ విస్తరణతో నష్టపోయిన వారికి ఏ ఆధారం చూపకుండా, వారిని క్వార్టర్ల నుంచి వెళ్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

వైద్యుడికి సన్మానం

మణుగూరు టౌన్, ఏప్రిల్ 19: ఇక్కడే పుట్టి పెరిగి ఉన్నత చదువులు చదివిన తర్వాత తిరిగి పుట్టిన ఊరిలో సేవలు అందించే అదృష్టం అందరికీ రాదు. అయితే మణుగూరు ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆస్పత్రిలో బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ మార్తిసాయి మోహన్ యాదవ్ ఈ ప్రాంతానికి చెందిన వారే. ఇక్కడే చదువుకొని ఇదే ప్రాంతానికి వైద్యుడిగా రావడంతో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, టీపీవో భాస్కర్ మధు, సిబ్బంది ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. శాలువ కప్పి సన్మానించారు.

పశువుల రవాణాకు అడ్డుకట్ట

అశ్వాపురం, ఏప్రిల్ 19: అర్ధరాత్రి పెద్ద పెద్ద కంటైనర్ల ద్వారా హైదరాబాద్‌లోని కబేళాలకు గుట్టుచప్పుడు కాకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. విశ్వ